ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 28.07.2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆదివాసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ అన్నారు.
2. జాతీయ మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ లో రెండు రోజుల బహిరంగ విచారణను ఈ రోజు ప్రారంభించింది.
3. మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా పలువురు ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాల కారణంగా పలు సాగునీటి ప్రాజెక్టులు నిండు కుండను తలపిస్తున్నాయి.

---------------

DHANASARI ANASUYA

ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ అన్నారు. గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి ఈరోజు మాట్లాడారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్, గిరిజన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.

(DESK)

MULUGU

ములుగు జిల్లా మేడారంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఏటా ఆర్ అండ్ బి శాఖ అధికారులు సేవలందిస్తుంటారు. అధికారుల సౌకర్యార్థం నాలుగు అంతస్తుల గెస్ట్ హౌస్ నిర్మాణానికి మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మేడారంలో ఇప్పటికే పంచాయతీరాజ్, రెవెన్యూ గెస్ట హౌస్లను నిర్మించారు.

పిటిసి ములుగు

NHRC

జాతీయ మానవ హక్కుల కమిషన్- NHRC హైదరాబాద్ లో రెండు రోజుల బహిరంగ విచారణ ఈ రోజు ప్రారంభమైంది. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన 109 కేసులను ఈ సందర్భంగా విచారించనున్నారు. జుబ్లీహిల్స్ లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో NHRC చైర్మన్ జస్టిస్ వి. రామ సుబ్రహ్మణియన్,

కమిషన్ సభ్యులు జస్టిస్  బిద్యుత్ రంజన్ సారంగి, విజయ భారతి సయని,జాతీయ మానవ హక్కుల కమీషన్ ప్రధాన కార్యదర్శి భరత్ లాల్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు. రేపు పలు మానవ హక్కుల కేసులు, అవగాహనకు సంబంధించిన కేసుల విషయంలో రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం అవుతుంది.

SDP

JAIPALREDDY - CM

మాజీ కేంద్రమంత్రి, సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు  నివాళులు అర్పించారు. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో లోతైన అవగాహన ఉన్న వ్యక్తి  జైపాల్ రెడ్డి అని అన్నారు. ప్రతి అంశంపై అద్భుతమైన వాగ్ధాటి, చతురత ఆయన సొంతమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి  పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోలేరని గుర్తుచేసుకున్నారు. జైపాల్ రెడ్డి  వర్దంతి సందర్బంగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హుస్సేన్ సాగర్ తీరంలోని  స్మృతి స్థల్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

(DESK)

TS CABINET MEET

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం సచివాలయంలో మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు  చర్చకు రానున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న ఆర్డినెన్స్, రేషన్ కార్డుల పంపిణీ, యూరియా నిల్వలు, ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం తదితర అంశాల పై  చర్చించి నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది.

NSD

MAHABOOBNAGAR - HEPATITIES

వ్యాక్సిన్ తో ప్రమాదకరమైన Hepatitis వ్యాధిని నివారించవచ్చని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ వివేక్ తెలిపారు. ప్రపంచ Hepatitis డే సందర్భంగా జిల్లా కేంద్రంలో ఈ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ ఆల్ ఇండియా రేడియో ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడుతూ Hepatitis వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకుతుందని, ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే Hepatitis వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

Byte: డాక్టర్ వివేక్

స్ట్రింగర్ మహబూబ్ నగర్

VENKAIAH NAIDU

తిరుమల తిరుపతి దేవస్థానముల నిధుల వ్యయంలో రాజకీయ జోక్యం ఉండరాదని మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. ఈ రోజు తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. టీటీడీ నిధులను శ్రీవారి భక్తుల సౌకర్యాలకే వినియోగించాలన్నారు. ఊరుకో గుడి.. బడి ఉండాలని.. బడి ఏర్పాటు బాధ్యత ప్రభుత్వాలు, గుడి నిర్మాణ బాధ్యతను టీటీడీ తీసుకోవాలన్నారు.

(DESK)

TS RAINS

రాష్ట్రంలో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, మెదక్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్, మేడ్చల్ పరిధిలో కూడా మోస్తారు వర్షం కురిసే

అవకాశం ఉందని తెలియచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలతో పలు సాగునీటి ప్రాజెక్టులు నిండు కుండను తలపిస్తున్నాయి.

(DESK)

ASIFABAD - ASP

మానవ అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించే కృషి చేయనున్నట్లు ఆసిఫాబాద్ జిల్లా ఏ ఎస్ పి చిత్తరంజన్ తెలిపారు. మానవ అక్రమ రవాణా నివారణ పై జైనూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ...

బైట్ .... ఏ. ఎస్. పి. చిత్తరంజన్

(PTC)

రాజన్న సిరిసిల్ల జిల్లా

ఈ రోజు నుంచి ఆగస్టు 3 వరకు నిషేధిత CPI మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యం లో , రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలో నక్సల్స్ ప్రభావిత గ్రామాలపై పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు. వేకువ జాము నుంచే అటవీ ప్రాంత గ్రామాలకు వెళ్లే వాహనాలతో పాటు, వాహన దారులను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

PTC

SRISAILAM

శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల నుంచి లక్షా 24 వేల క్యూసెక్కులు, సుంకేసుల నుండి 95 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుంది. దీంతో రెండు గేట్లు ఎత్తి నాగార్జున సాగర్ కు 53 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882 అడుగుల వరకు వరద నీరు వచ్చి చేరిందన్నారు.

SIRCILLA - RAINS

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత ఆరు రోజులుగా కురిసిన వర్షాలతో 30 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. జిల్లాలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లా లోటు వర్షపాతం నుంచి సాధారణ వర్షపాతానికి చేరుకుందని అధికారులు తెలియచేశారు. నిన్నటి వరకు అత్యధికంగా రుద్రంగిలో 34 మిల్లీమీటర్లు, చందుర్తిలో 36, వేములవాడ రూరల్లో 37 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది.

(PTC)

SANGAREDDY

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో 1863 క్యూసెక్కుల వరద రిజర్వాయర్ లోకి వస్తుంది. సాగు, తాగునీటి అవసరాల కోసం 633 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. సింగూరు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 29.931 టీఎంసీలు కాగా, ప్రస్తుత రిజర్వాయర్ నీటిమట్టం 19.762 టీ ఎం సి లు గా ఉంది.

(PTC)

ఎండిఎం కార్మికుల నిరసన

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయు జిల్లా నాయకుడు కృష్ణమాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మధ్యాహ్నం భోజనం కార్మికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనం పక్కాగా అమలు చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల బిల్లులను చెల్లించాలని, ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

PTC